Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

పట్టాభిరామ శర్మ, బ్రహ్మభట్ల

స్త్రీవిద్యాసారసంగ్రహము

బెజవాడ, 1911

Record no. 236

Paṭṭābhirāma arma, Brahmābhaṭla

Strīvidyasārasaṅgrahamu

Bejavāḍa, 1911

Record no. 236

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

పట్టాభిరామ శర్మ, బ్రహ్మభట్ల.

స్త్రీవిద్యసారసంగ్రహము / బ్రహ్మభట్ల పట్టాభిరామ శర్మగారిచే రచియింపబడినది.- బెజవాడ : వాణీ ముద్రాక్షరశాల, 1911.

24 p. ;12 cm.

Record no. 236

Paṭṭābhirāma Śarma, Brahmābhaṭla.

Strīvidyasārasaṅgrahamu / Brahmābhaṭla Paṭṭābhirāma Śarmagāricē raciyimpabaḍinadi.- Bejavāḍa : Vāṇī Mudrākṣaraśāla, 1911.

24 p. ;12 cm.

Record no. 236

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం

పుస్తకము పేరు శ్రీ విద్యా [illegible]

గ్రంథకర్త ...

పుస్తకము సంఖ్య 10660 వర్గ సంఖ్య ...

బాలకృష్ణ బైండింగ్ వర్క్సు
తెల్లగాంధిబొమ్మ వద్ద. ఉన్నారువారి వీధి. చీరాల.

స్త్రీవిద్యాసారసంగ్రహము.

ఇది

[illegible] గ్రామ వాస్తవ్యులును, [illegible]

[illegible]

బ్రహ్మశ్రీ భట్ల పట్టాభిరామ శర్మగారిచే

రచియింపంబడె.

సి. కోదండరామయ్యచే

[illegible] వారి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1911.

వెల 0-0-6.

376 పట్టా- స్త్రీవిద్య

గ్రంథసంఖ్య 10660

[illegible]

[illegible]

[illegible]

రో గనక స్వదేశాభివృద్ధి, స్వదేశాభివృద్ధియనియెంత మొరబెట్టినను నిష్ప్రయోజనమే! మరలెల్లను శుభ్రపరచిన ధూమశకటం బొక్కమనుజుండు పెక్కామడ యెట్లు నడపునో యట్లే మన సంఘమందుగల లోపంబులఁ జక్కఁబరచిన నిమిషమాత్రంబున దేశాభివృద్ధి సాగింపవచ్చును. అంతియె కాని యాకీలెరుగనంతవరకీ దేశమిట్లధోగతిపాలు కావలసినదే. అది యెద్దియన మనము స్త్రీలకు మంచి విద్య నేర్పించి స్వాతంత్ర్యయ మివ్వక నధమగతి ద్రోయుటయే మన దేశము క్షీణదశనొందుటకు మొదటి కారణము. ఏనాడు మనము స్త్రీలఁ నధికముగాఁ జూతుమో యానాటి నుండి మన దేశము తప్పక బాగుపడును. ఇంగ్లాండు మొదలగు దేశములున్నతదశ నొందుటకు గారణము స్త్రీ విద్య స్త్రీ స్వాతంత్ర్యములే! మొన్న మొన్నటి దాక పేరు ఊరు లేని జపాను ముప్పది సంవత్సరములలో నున్నతదశకు వచ్చుటకు కారణము స్త్రీ విద్య స్త్రీ స్వాతంత్ర్యములే! పురుషు లెన్నివిద్యలు నేర్చినను స్త్రీలవలె ధైర్యసాహసంబులు లేకఁ పట్టుదలతోఁ బనిఁ

సేయక అన్యోన్య వైరంబులం దనవరతముఁ జరియించుచుఁ సకల రత్ననిలయంబగు స్వదేశనావను అతి బీద తనంబను సంద్రంబున ముంచుచున్నారు. పూర్వకాలంబున స్త్రీలు సకలవిద్యల నభ్యసించి ప్రతికార్యమునకు ముందంజ వేయుచుండెడివారు. కావుననే మన్వాది మునిచంద్రు లమాత్యాది రాజకీయోద్యోగంబుల స్త్రీలనే నియమించుట శ్రేయస్కరంబని తమ గ్రంథములఁ వ్రాసిరి. పూర్వకాలంబున స్త్రీలు పెక్కువిద్యలు నేర్చి తమ విద్యాప్రౌఢిమచే రాజ సభల పరమహంసాది బిరుదములను, రాచకార్యంబుల మంత్రిపదవులును, ధైర్యసాహసంబుల సేనానాయకత్వాదులంది యెన్నరాని మన్ననలకు లోనైనట్టు పెక్కుచోట్ల గానవచ్చుచున్నది. పురుషులకన్న స్త్రీలకు ధైర్యంబు పెక్కుమడుంగు లెక్కుడుగావుననే ప్రతి గ్రామమునకు రక్షకభటులుగా స్త్రీలే యుండెడివారు. పరరాజులు దండెత్తివచ్చినను యా పురిని స్త్రీలే రక్షించుచుండెడివారు. రాజులయొద్ద ధర్మోపన్యాసకులుగా స్త్రీలే యుండెడివారు. అప్పుడట్టివారుండుటంబట్టి

మె యీ హైందవ దేశంబు సకలరత్నంబులకు స్థానభూతంబై ధర్మంబున కాధారంబై ఫలభరితవృక్షాభిరామంబై అవిరళధనసమృద్ధంబై పతివ్రతలకాకరంబై యెల్లరాజ్యంబులకు బుట్టినిల్లై దైవభక్తికిక్కయై మారి మహామ్మారి కాటకాది దుర్భిక్షభయంబులు లేక స్వకాయకష్టజీవులచేఁ భాసమానమైయుండెడిది. ఇటీవల మన స్త్రీలకు విద్యగరపుట యెప్పటినుండి మానితిమో అప్పటినుండి మనకిట్టి యిక్కట్టులు వాటిల్లినవి. పురుషులు సర్వకార్యంబులు తమవల్లనౌచున్నవని తలతురు కాని యదికల్ల. ప్రజాభివృద్ధికిని దేశాభివృద్ధికిని సంఘాభివృద్ధికిని సకలసౌఖ్య సమృద్ధికిని స్త్రీలే కారకురాండ్రు. సర్వంబునకు శక్తి ప్రధానదేవత. మన శరీరములు శక్తిహీనంబులైనతరి మనము దుర్బలులమౌచున్నారము. మనవారు "సర్వం విష్ణుమయం జగత్" ను వాక్యమును వాడుచుండిరిగాని నిజమైనచో దానికి బదులుఁ "సర్వం శక్తిమయం జగత్"ని యుండుట ముఖ్యమని నాయభిప్రాయము. ఆశక్తి స్వరూ

పధారిణులగు యతివలుండఁకున్న జగమంతయు సున్న. గానఁ నట్టి మగువలకు విద్యాబుద్ధులు గఱపి వారి నున్నతదశకుఁ దెచ్చిననాఁడే మనదేశము బాగుపడును గాని వారున్నతదశకు రాకున్న బాగుపడదని నొక్కి వక్కాణించుచున్నాడ. జపాను యుద్ధంబునఁ దాఁగన్న పుత్రత్రితయంబు మడయుటకు దుఃఖించు నొక్క మానవతిని గొందరు పెద్దమనుష్యులు పరామర్శ జేయుటకేగఁ నాపె వారింగాంచి తాఁ శోకించుటపుత్రనష్టంబునకుగాదనియు యుద్ధంబొనర్ప నింకొక్కండు లేకుండుటకు చింతించుచుంటిననియుఁ జెప్పెనఁట. కావున అట్టి వీరమాతలు మన హిందూదేశమునందు మాత్రము లేకుండిరా? ఉన్నారు. పెక్కండ్రున్నారు. పూర్వము రణతిక్కన సమరంబున కరిగి, యందు నిల్వజాలక పలాయనుండై యింటికరుదెంచి స్నానమొనర్ప నీళ్ళుంచుమని భార్యతోఁ జెప్ప, యా సాధ్వీమణి స్త్రీలకుంచు రీతి రహస్యస్థలమున నీళ్ళగిండియు, నందుపై పసపుముద్దయునుంచి నులకమంచమొకటి చాటుఁ బెట్టనది గాంచి తిక్కనామాత్యుండు వ్యసనపడుచుండ భార్య

యిట్లనియె: “కం॥ పగఱకు వెన్నిచ్చినచో । నగరే నిను మగతనంపు నాయకులందర్ । ముగురాడువారమైతిమి । పగపేటికి జలకమాడ వచ్చినచోటన్॥” అనుటయు, భోజన సమయంబున విరిగినక్షీరంబులు బోయుటం జూచి యిట్లేల విరిగెనని యడుగ, తల్లి “క॥ అసదృశయుగ నరివీరులం । బసమీఱంగ గెలువలేక పందక్రియన్నీ । వసివైచి విఱిగివచ్చినం । బసులున్విఱిగినవి, తిక్క! పాలున్విఱిగెన్॥” అనుటయుంనాకర్ణించి సిగ్గునొంది యట నిల్వక రణంబునకేగి జయంబొంది మరల యింటి కరుదెంచెనట. కావున అప్పటికిప్పటికి నింకెప్పటికైనను మనదేశమందుకూడా వీరమాతలు పెక్కండ్రున్నారు గాని లేకపోలేదు. గ్రంథ విస్తర భీతిచే వర్తమానమందున్న వారిపేర్లు వ్రాయుమానితిగాన మన్నింపుడు. జగద్విశ్రాంత యశస్సాంద్రుండగు స్వామి వివేకానందయతిచంద్రుండు సహితము తా నిచ్చిన యుపన్యాసంబుల స్త్రీలకు విద్యనేర్పి వారిని మంచిదశకు దెచ్చువరకును మనదేశము బాగుపడదనియు హిందూ మతధర్మంబులు పరదేశంబుల వె

దజల్లు సమయంబున వైరులు తనకొనరించు పెక్కు యిక్కట్టులను స్త్రీల సాహాయంబుచేఁ దప్పించుకొంటిననియుఁ జెప్పియున్నారు. ఈశ్వరచంద్ర, విద్యాసాగర, రామమోహన దయానందాది మహామహులెల్లరు స్త్రీవిద్యా స్త్రీ స్వాతంత్ర్యములకు తమ జీవితములు ధారవోయుట యెల్లరకుఁ గరతలామలకంబె. కావున మనముఁ బ్రస్తుతము స్త్రీలను బాగుపఱచుట కాలోచించవలెను. సర్వజనాంతరవర్తియు, సర్వకారణశక్తియు, సృష్టి స్థితి లయకారణభూతానువర్తియు నగు పరాశక్తి చతుర్యుగంబుల కాలానుగుణ్యంబుగా స్త్రీరూపధారిణియై ప్రతిగేహంబున చరించుచుండు యా శక్తిస్వరూపిణులే మన స్త్రీలు. అట్టివారు మనకు నున్న నాహర్హులుగాకుందురే? మనము నిష్పక్షపాతబుద్ధితో నిజానిజములు యోచింప మొట్టమొదట నెవ్వరిచేఁ జన్మించితిమో విచారింపుడు. మనల నవమాసంబులుమోసి ప్రాణంబులపైఁ నాసద్రోసి ప్రసవించి బాలగ్రహాది యకాలసంభవ రుగ్మతాదులవాతఁబడకుండఁ నహర్నిశంబులు సద్గుణౌషధంబుల సజీ

వులఁ జేయు మానవతీమణులగాంచి మత్సరగ్రస్థులమాటకన్న మనకు హీనమైన దింకొకటున్నదా? స్త్రీలకు మన్ననగలిగింప నెంచి హరిహర బ్రహ్మాదులు విద్యాధిదేవతగా సరస్వతి నేర్పరుపలేదా? వారికన్న మనమధికులమా? కాము! కాము! ఎన్నటికినిఁ గాము. కావున స్త్రీలకు మంచివిద్య నేర్పించుటయే ముఖ్య కర్తవ్యము. పూర్వము మన హిందూదేశము ధైర్యంబునకు బుట్టినిల్లులు, సాహసంబునకుఁ బట్టుకొమ్మలుఁ వితరణాదిగుణంబుల కునికిపట్టులుఁనగు స్త్రీలచే భాసమానంబై, యిప్పుడు వంటయింట నిలచియుండు స్త్రీల కునికిపట్టయినది. అది వారి ననవలసినదెంతమాత్రముఁ గాదు. మన పురుషులొనరించుదుర్మార్గమే! "తాఁ జెడినకోతి వనమంతయుఁ జెరచు"చందంబునఁ బురుషులు తమ స్వబుద్ధివల్లఁ జెడుచుఁ దాముఁ జెడినదే గాక స్త్రీలను బానిసలుగాఁ జేసి యింటనుంచి విద్యలు నేర్పక సంసారకూపంబునఁ ద్రోయుచున్నారు. ఇప్పుడిప్పుడజ్ఞానాంధకారావృతంబగు స్త్రీల హృత్కమలంబులు వికసింప జ్ఞానభాస్కరోదయంబగుటచేఁ గొందరు

మానవతీమణులు మేల్కాంచుచుండిరి. ఈ నడుమనొక విదుషీమణి యొకానొక పత్రికామతల్లికయందు పురుషులు తమ్మునింటనుంచి విద్యాబుద్ధులఁ గఱుపక పశుప్రాయురాండ్రగాఁ జేసి సేవకావృత్తియందుంచుటచేఁ తత్కార్యానుభవవతులై తాము యితరులకుఁ సేవఁ జేయుచు యహర్నిశంబులు నిద్రాహారంబులు లేక వర్తించుచుండిరనియు తమ సేవకావృత్తియందొక వేళనైన మనస్సంతోషమున్నది గాని పురుషు లనవరతము తదేకమనస్సుతోఁ బనిఁ జేయుటచేఁ పెక్కురోగముల పాల్పడుచున్నారనియుఁ జక్కని వ్యాసమొకటి వ్రాసె. గాన నోసోదరులారా! యామె జెప్పినట్లు మనమొనరించునది మనమే యనుభవించుచున్నారము. "గత జలసేతుబంధనము" చందంబునఁ జరిగినదానిఁ గూర్చి విచారింపక పైజెప్పిన వాక్యంబులు మీ హృదయంబులందుంచి మీరు మీ దేశాభివృద్ధిఁ గోరినవారైతిరేని దేశమాత సేవయం దనవరతము మీ దేహాదు లర్పించువారైతిరేని భగవంతునిచేఁ సృజియింపఁబడిన సమస్త ప్రాణిజాలంబులొక్కటియెగాని యెక్కువ తక్కువ

లులేవనియుఁ నందరమొక్కటియేననియు మీ మనస్సులయందుండెనేని మీరు స్త్రీలను హీనభావముతోఁజూడక వారినిఁ సేవకావృత్తియందు నియోగింపక వారుప్రకృతి స్వరూపిణులనియు వారివల్లనే మనదేశమిదివరకు మహోన్నత దశననుభవించినదనియుయిప్పుడిట్లగుటకు కారణము మనము వారిని నీచముగాఁ జూచుచుండుటేననియు మీ మనస్సులయందుంచి వారికి విద్యాబుద్ధులు గఱపి పూర్వపు రీతి మరల మనదేశమాతను మహోన్నతదశఁ ననుభవించునట్లు జేసి అన్ని దేశంబులయం దిది మిన్నయనిపింపఁ బ్రార్థించుచున్నాడను.

ఇక స్త్రీలు గౌరవ పాత్రులౌదురా కారాయను సంగతులను విచారింపఁవలయును. మనమెట్టి సంగతులను విచారింపవలసినను శ్రుతిస్మృతి పురాణేతిహాసంబులె యాధారంబులు. గాన యందేమి వ్రాసియున్నవో చూతము. మన శ్రుతులుఁ "మాతృదేవోభవ" అని ముందు మాతృశబ్దముదలచి వెనుక పితృశబ్దము దల

చుటవల్లను "యథాభూమి స్తథానారీ తస్మాత్తాంన తుదూషయేత్" భూమివలె స్త్రీలు పవిత్రురాండ్రని పరాశరస్మృతియందున "సర్వగాత్రాణియోషితామ్" స్త్రీలు సర్వాంగ పావనులని బృహస్పతి ధర్మశాస్త్రమునందున జెప్పియుండుటను బట్టి స్త్రీజన్మ మత్యంత యుత్తమమైనదని స్పష్టమౌచున్నది. శ్లో॥ ద్విధా కృత్వాత్మనోదేహ । మర్థేనపురుషోభవత్ । అర్థేననారి తస్యాంతు । విరాజమసృజత్ప్రభుః॥ భగవంతుడు తన శరీరమును రెండుభాగములుజేసి అందు సగము స్త్రీగను మిగిలిన సగము పురుషునిగను జేసెననియు "అర్థోవాఏష ఆత్మనోయత్పత్నీ" భార్య భర్తకర్థశరీరమని శ్రుతులు జెప్పుచుండ యట్టి స్త్రీలకు విద్యకూడదని వాదించుట తనకుగల కరద్వయములలో యొక హస్తమునకు సకల భూషణములబెట్టి రెండవ హస్తమునకేమి బెట్టకవిడిచిన యెంతయందముగానుండునో యట్లే యుండును. పూర్వకాలంబున స్త్రీలకత్యంతగౌరవముకలదు. ఇక్కాలంబునఁ బ్రతివారు కుమారుడు కావలెనని కోరినట్లు పూర్వకాలంబునఁ బ్రతివారును కూ

తులుకావలెనని గోరుచుండెడువారు. స్త్రీల యందెం
తగౌరవమో లేకున్న అట్టికోరికలఁ గోరుట కవసర
మేయుండదు. కూతులుగావలెనని కోరువారు «అథ
యయిచ్ఛేత్ దుహితా మే పండితాజాయేతసర్వమా
యుర్యాదితి తిలౌదనంపాచయిత్వా సర్పిష్మంతమశ్నీ
యాతామీశ్వరౌ జనయితవై» పండితయు సంపూర్ణా
యువుగల కూతులంగన నెంచిన భార్యా భర్తలిరువు
రు నువ్వుల పులగమువండి నేతిలోగలిపి భక్షించిన స
కల సద్గుణగనియగు స్త్రీ జన్మించునని శుక్లయజుర్వే
దము బృహదారణ్యకము ౬ వ అధ్యాయము చతుర్థ
బ్రాహ్మణము 18 వ మంత్రమందున్నది. గాన పూర్వ
కాలంబునఁ పురుషులకన్న స్త్రీలకే యధికగౌరవము
కలదని స్పష్టమాచున్నది. ఇప్పు డిప్పుడు కొందరు
పండితంమన్యులు స్త్రీవిద్య స్త్రీ స్వాతంత్ర్యయములు
కూడవని వాదించుచు «నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి» య
నువాక్యమునుబలుకుచున్నారు. ఈవాక్యమక్కాలంబు
ననెక్కడఁగానగాదు. అయినను విచారింతము. శ్లో॥ అను
కూలకళత్రో యస్తస్యస్వర్గ ఇహైవహి। ప్రతికూలక

కళత్రస్య నరకోనాత్రసంశయః॥ ఎవనికి అనుకూలమైన
భార్యగలదో వానికి యీలోకమే స్వర్గలోకము ప్రతి
కూలమైన భార్యగలవానికి యిదే నరకలోకమని దక్ష
స్మృతియందున్నదిగాన తన సతి అనుకూలవతిగావలెన
న్న విద్యలేకున్న నెట్లాను? «విద్యావిహీనపశుః»
అనువాక్యము వ్యర్థమానా? కావున ప్రతి స్త్రీకి తప్ప
క విద్యయుండవలసినదే. అదియును గాక పూర్వకా
లంబున విద్యావతులగు యువతులు పెక్కండ్రుండి శి
ష్యులకు పాఠములు సహితము జెప్పుచుండెడివారలు.
అందువల్లనె వ్యాకరణసూత్రభాష్యమందు పతంజలి «ఉ
పేత్యాధీయతేతస్యా ఉపాధ్యాయీ ఉపాధ్యాయా»
4 అ 3 ప్ర 21 సూ॥ ఏయతివ పాఠము జెప్పునో
యామె యుపాధ్యాయి లేక యుపాధ్యాయ యని పిలు
వబడుననియు «అపిశలమధీతే బ్రాహ్మణీ అపిశలా బ్రా
హ్మణీ, కాశకృత్స్నినా ప్రోక్తా మీమాంసా కాశకృ
త్స్నీ, కాశకృత్స్నిమధీతే కాశకృత్స్నా బ్రాహ్మణీ»
అ 4 పా 1 సూ 14. అపిశలనాము గ్రంథమునుఁ జదివిన
బ్రాహ్మణిని అపిశలయనియు కాశకృత్స్న మీమాం

సశాస్త్రము జదివిన బ్రాహ్మణిని కాశకృత్స్నయని
యు ననుచుండెడివారని వ్రాయుటను బట్టియు; శ్లో॥ శీ
లావిజ్ఞామారులామోరికాద్యా। కావ్యంకర్తుం సంతివి
జ్ఞాఃస్త్రియోపి। విద్యాంవేత్తుం వాదినోనిర్జేతుం। వి
శ్వంవక్తుం యఃప్రవీణస్సవంద్యః॥ శీలావిజ్ఞా మారులా
మోరి కాద్యతివలు కావ్యరచనా సామర్థ్యముగలవా
రును పండితులతో వాదించి గెలువగలవారునునని ధన
దేవుండను కవివరుండు వ్రాయుటను బట్టియు; శ్లో॥ పా
ర్థస్యమనసిస్థానం। లేభేఖలుసుభద్రయా। కవీనాచం
వచోవృత్తి। చాతుర్యేణ సుభద్రయా॥ సుభద్ర అర్జు
నుని మనస్సునందెట్లు నివసించెనో యట్లే కవయిత్రి
యగునీ సుభద్ర తన కవితాచాతుర్యముచే కైసరుల
మనములయందు స్థానము సంపాదించెనని రాజశేఖర
కవిశిఖామణి వ్రాయుటనుబట్టియు; శ్లో॥ శబ్దార్థయో
సమోగుంఫః। పాంచాలీరీతిరుచ్యతే। శీలభట్టారికో
వాచి। బాణోక్తిషుచసాయది॥ శీలభట్టారిక యను
స్త్రీయొక్కయు బాణునియొక్కయు కావ్యములయం
దుండు పద గుంభనము అర్థకౌసల్యముఁ గాంచినఁ

10660

పాంచాలరీతియని యొక కవీశ్వరుండు వర్ణించుటఁబట్టి
యు యిప్పటి ఓనమాలఁ జదివిన స్త్రీలవలెఁ గాక
పూర్వకాలంబున గొప్ప విద్వాంసురాండ్రుండెడివార
నియు తాముఁ జదివిన విద్య లితరులకుఁ నేర్పుచుండె
డివారనియు సాధారణపు యిప్పటిబడిచదువుగాక తర్క
మీమాంసాది శాస్త్రంబులుఁ జదివి కవయిత్రులై రాజసభ
ల విద్వాంసులగు పురుషులతో వాదించి గెలుపొందు
చుండెడివారనియు స్పష్టమాచున్నది. అక్కాలమునం
దట్టి విదుషీమణులుండఁబట్టియే ప్రతి పురుషుండును నీ
వెవ్వరి సుతుడవని తన్నితరులెవ్వరైన యడిగిన యి
ప్పటివారు తండ్రిపేరు జెప్పినట్లప్పటివారు తల్లిపేరు జె
ప్పుచుండెడివారు. ఒక్కతరి దీర్ఘతముని నీవెవ్వరని య
డుగ "దీర్ఘతమామామతేయః" మమతాదేవి సుతుడ
దీర్ఘతముడననెను. ఇంకొక తరి మహిదాసునడుగ
"మహిదాస ఐతిరేయః" అయితిరేయసుతుడ మహి
దాసుడననెను. ఇట్టి దృష్టాంతములఁ జూప నెంచిన
పెక్కులున్నవిగాన వీటినిబట్టి చూడ యక్కాలంబున
స్త్రీ లెక్కువ గౌరవనీయులుగా నుండెడివారని తేలు

చున్నది. వేదములు సహితము విద్యావిషయము న స్త్రీపురుష భేదమెంచక సమభావమునే తెల్పుచున్నవి. అదియెట్లన «స్త్రియస్సతీః । తాఉమేపుగ్ంసఆహుః» అను వేదవాక్యమునకు మాధవ విద్యారణ్య స్వాములవారీ క్రింది విధమున వ్యాఖ్యానము వ్రాసిరి. «స్త్రియస్సతీః ఇతియాలోకప్రసిద్ధాః స్త్రియఃసతీః సద్రూపాః గురుకటాక్షేణ । సదేవసోమ్యేదమగ్ర ఆసీదిత్యాదిశ్రుత్యుక్తం సద్వస్తుబుధ్వా తదనుభవేన తద్రూపావర్తంతే, తాఉతాఅపిస్త్రియః మేమతేపుంసఆహుః బ్రహ్మవిధఃపురుషాన్కథయన్తి। యద్యపిశరీరే స్త్రీలక్షణందృశ్యతే, తథాపిపురుషస్యోచితం తత్వజ్ఞాన మస్తీతిపురుషలక్షణ సద్భావాత్పురుషత్వంతా సామభిజ్ఞాఃకథయన్తి, యేతుశరీరేశ్మశ్రు ప్రభృతిభిః పురుషలక్షణైర్యుక్తా అపిపురుషస్యోచితం తత్వజ్ఞానసంపాదయంతి, స్త్రీణాముచితేనమోహేన ఉపేతత్వాత్ తే స్త్రియఏవేత్యభిప్రాయః॥ స్త్రీయై జన్మించి శరీరమున స్త్రీలక్షణములు గలిగియున్నను తత్వజ్ఞానముఁ కలిగియున్ననాస్త్రీలను పురుషులుగానే భావింపవలయు తత్వజ్ఞా

నసూన్యులై లోకమోహ నిమగ్నులై యుక్తాయుక్త విచక్షణరహితులై మత్సరగ్రస్తులై నిరక్షర కుక్షులై సాధుజనుల నపవాదముల పాలుజేయుచు స్త్రీలపైకి దాడివెడలు పురుషులు మీసములు గడ్డములు గలిగియున్నను స్త్రీలకన్న నధములుగా నెంచవలెను» అనియున్నది గాన విద్య చదువుట కధికారము స్త్రీపురుషులకు సమానమని తేలుచున్నది. «సదా ప్రవృష్టయాభావ్యం గృహకార్యేషు దక్షయా సుసంస్కృతోపస్కరయావ్యయేచా ముక్తహస్తయా» గృహకార్యదక్షతయు,నాయవ్యయవివక్షతయు,సంతోషితస్వాంతయు పాకశాస్త్రాగ్రగణ్యయునై స్త్రీయుండవలెనట. అదియునుగాక, «సాంవత్సరికమాయం సంఖ్యాయ తదనురూపం వ్యయం కుర్యాత్॥» స్త్రీలు సంవత్సరముకువచ్చురాబడి లెక్కించి తదనురూపమైన ఖర్చు జేయవలెనని వాత్స్యాయన ప్రణీత కామసూత్రమందుగల సహధర్మిణి చర్యయందుండగా గృహోదాయవ్యయ భారసంభరితలగు స్త్రీలకు విద్యకూడదని వాదించుటకేల లజ్జవొడమకున్నదో వ్రాయజాల. ఆర్యులారా!

పైన వ్రాసినసంగతులనుబట్టి స్త్రీవిద్య అత్యంతవసర
మనుమాట మీకు స్పష్టమానుగాని స్త్రీ లెంతవరకు
చదువవలెను, వేదవిద్యాధికారము స్త్రీలకున్నదా, లే
దాయను సంగతులు మనమాలోచించవలెను. స్త్రీల
కు అన్నివిద్యలు నేర్పవచ్చునని మనకు పెక్కుచోట్ల
కానవచ్చుచున్నది. స్త్రీలు వేదముఁ జదువఁవచ్చున
ని వేదములే వేనోళ్ళ ఘోషించుచున్నవి. అదెట్లన
"యాగాదిషు స్త్రీపుంసయోరుభయో రధికారాధి కర
ణమ్॥" యజ్ఞాధికారము స్త్రీపురుషుల కిరువురకు గలద
ని జైమినాచార్యులు పూర్వమీమాంస శాస్త్రమున
మూడవ ప్రకరణంబున వ్రాసియుండుటనుబట్టియు, పై
ప్రకరణమునందె బాదరాయణాచార్యులవారు స్త్రీకి
స్వాతంత్ర్య ధనాధికారము గలదని జెప్పుటఁబట్టియు, వే
దాధికారము స్త్రీలకుగల దంతియగాక "పత్నీమధ్యా
పయేత్ కస్మాత్ పత్నీజుహుయాదితివచనాత్॥" భా
ర్యకు వేదాదివిద్యల నేర్పవలెను భార్య అగ్నిహో
త్రము జేయు నధికారముగలదిగాన అధ్యయనము జేయ
కున్న 'అగ్నిహోత్రము జేయు టశక్యమని గోబిలగృ

హ్యసూత్రము 1 ప్ర॥ 3 ఖం॥ 15 సూత్రమందుండుట
నుబట్టియు, అంధమూకబధిరాదులకు సైతము యజ్ఞాధి
కారముండుటచేఁ మూకలు వచింపవలసిన మంత్ర వా
క్యములు వారిభార్యలు పఠించునాచారముండెను. "త
స్మైగోత్రాయేహజాయాపతీసగ్రథేదాం" అను శ్రుతి
పైదానినే నిర్ణయించుటచేతనున్నూ; ఋగ్వేద సం
హితయొక్క 5 వ మండలములోని 28 వ సూక్తము
ను విశ్వవారయను స్త్రీయు, ఋగ్వేదము 10 వ మం
డలములోని 125 వ సూక్తమును అంభ్రిణుని పుత్రి
వాక్కనునామెయు, 19వ సూక్తము అగస్త్యుని భా
ర్యయగు లోపాముద్రయను స్త్రీయు, నేటివరకు వి
వాహకార్యంబులఁ వాడఁబడుచు వైవాహిక సూక్త
మనుపేర నొప్పుచున్న ఋగ్వేదము 10 వ మండలము
లోని 85 సూక్తమును సవితృపుత్రియగు సూర్యయ
ను నామెయు రచియించుటఁ జూడ స్త్రీలకు వేద వి
ద్యాభ్యాసనాధికారము, వేదసూక్తములను రచించు
శక్తియు గలదనుట నిర్వివాదాంశము. అంతియ గాక
స్త్రీలకు బ్రహ్మవిద్యాధికారము కలదా లేదాయని కల్గి

న పూర్వపక్షమునకు సిద్ధాంతముగాఁ జెప్పిన "అంతరా చాపితదర్దృష్టేః" అను సూత్రభాష్యమందు "రైక్వ వాచక్నవీజానశ్రుతి ప్రభృతీనామేవం భూతానామపి బ్రహ్మవిత్త్వశ్రుత్యుపలబ్ధేః" అను వాక్యానుసారము వాచక్నవియనుగార్గికి బృహదారణ్య పంచమాధ్యాయ పంచమబ్రాహ్మణమున "అథహైనంగార్గీ వాచక్నవి ప్రపచ్ఛ"యను భాష్యమునుబట్టి స్త్రీలు బ్రహ్మవాదినులుగానుండిరనుటకు సందియములేదు. శులభ జనకజమహారాజుతో వాదించి బ్రహ్మవాదినియను బిరుదమందె నంతియుగాక "తయోర్హామైత్రేయీ బ్రహ్మవాదినీ బభూవ" యను మైత్రేయిబ్రాహ్మణమును బట్టియాజ్ఞవల్క్యునిభార్య బ్రహ్మవాదినిగాయుండెననుటనుబట్టియు గార్గిస్మృతియందు స్త్రీలు విద్యాధికులు పూజ్యులనుటఁబట్టియు జూడ పూర్వకాలంబున సకల విద్యా సంపూర్ణలగు స్త్రీలీభారతభూమికి మండనముగానుండిరనుట యతిశయోక్తిగాదు. మరియు "ప్రావృతాం యజ్ఞోపవీతినీ మభ్యుదానయన్ జపేత్ సోమోదదత్ గంధర్వాయేతి॥" వస్త్రయజ్ఞోపవీత ధారిణియ

గు సతిని దీసికొనివచ్చి వరుడు "సోమోదదత్" అను మంత్రము పఠించవలెనని గోభిలగృహ్యసూత్రమందుండుట జూడ స్త్రీలకు ఉపనయనమున్నూ యజ్ఞోపవీత ధారణాధికారమున్ను యున్నట్లు తేలుచున్నది. మరియు శ్రీమద్రామాయణము అయోధ్యాకాండము 20వ సర్గమందు "కౌసల్యాపితదాదేవి" అను శ్లోకమారంభము జేసుకొని "తాంశుక్లక్షౌమసంవీతాం" అను శ్లోకాంతమువరకుగల ఆరు శ్లోకములయందు కౌసల్య తెల్లవారుఝామున లేచి విష్ణుపూజగావించి మడిగట్టుకొని నిత్యవ్రతము జేయుచు సమంత్రకముగా యగ్నిహోత్రములో నాహుతులు వేల్చుచు హోమము జేయుచున్న తల్లి మందిరమునకు శ్రీరాముం డరుదెంచి దేవకార్యము నిమిత్తముచ్చటనుంచిన పెరుగు, నెయ్యి, అక్షతలు, ఉండ్రాళ్ళు, పాయసము, వరిపేలాలు, తెల్ల పువ్వులు, పులగము, సమిధలు జలపూర్ణకుంభమునుంగాంచి యిష్టశిద్ధికి తెల్లపట్టుబట్టగట్టుకొని దేవతర్పణ జేయుచున్న తల్లినిగాంచెనని యుండుటచేతను, శ్రీమద్రామాయణము అయోధ్యాకాండ 87 వ సర్గలో

"లక్ష్మణేన సమానీతం సీతంవారి మహాయశాః ఔప వాశ్యంతథాకార్షీద్రాఘనస్సహసీతయా॥ శ్లో॥ తత స్తుజలశేషేణలక్ష్మణోప్య కరోత్తథా। వాగ్యతాస్తే త్రయః సంధ్యాం సముపాసత సంహితః॥

లక్ష్మణుండు తెచ్చిన జలమును రాముడు ద్రావి సీతతో నాటిరాత్రి యుపోష్యము జేసెను. మిగిలిన జలము లక్ష్మణుండు పానము జేసెను. తరువాత వారు మువ్వురు మౌనవ్రతులై నిశ్చలచిత్తములతో సంధ్యావందనము జేసిరనుట వల్లను, శ్రీమద్రామాయణము సుందరాకాండ 14 వ సర్గలో "సంధ్యాకాలమనాశ్శ్యామా ధృవమేష్యతిజానకీ। నదీంచేమాంశివజలాం సంధ్యార్థేవరవర్ణినీ" శ్రేష్ఠురాలగు జానకి సంధ్యాకాలంబున నిర్మల జలవాహినియగు యీనదికి సంధ్యవార్చుకొనుటకు వచ్చుననియు, నందే "యదిజీవతిసాదేవీ తారాధిప నిభాననా। ఆగమిష్యతిసావశ్య మిమాంశివజలాంనదీమ్" పూర్ణచంద్ర నిభాననయగు సీత జీవించియున్న యీనదికి సంధ్యావందనమునకు తప్పకవచ్చునని యుండుటచే పూర్వకాలంబున స్త్రీల కుపనయనములు

న్నూ సంధ్యావందనాధికారమున్నూ వేదవిద్యాభ్యాసనాధికారమున్ను గలిగినట్లున్నూ అస్త్రవిద్యయందును ఆకాశగమన విద్యయందును మంత్రజ్యోతిషమీమాంసాదిసర్వవిద్యలయందును ప్రవీణులైన మానవతీమణులు పెక్కండ్రీ భారతమాతనలంకరించినట్లును శ్రుతిస్మృతి పురాణేతిహాసంబులయందున్నది. వారల నామంబులు వ్రాయుటకు గ్రంథవిస్తరభీతిని విరమించి యింకొకతరి వ్రాయబూనినాడ. అప్పయ్యదీక్షితులుగారి కుమార్తెను మూఢుడగు మేనల్లున కివ్వదలచిన యాకన్య యరుదెంచి "అహంకథంద్వితీయాశ్యాత్ ద్వితీయాశ్యామహంకథం" అహంకథమను నవ్యయముల ప్రథమాద్వితీయలుగా జెప్పు మూఢునకు నేనెట్లు భార్యనగుదునని చెప్పెనట. ఈ స్త్రీయెంత విద్వాంసురాలో మీరే యోచింపుడు. భోజరాజు కాలమున పెక్కండ్రు విద్యావతులును కవయిత్రులును నగు యువతులున్నట్లును వారికి సంస్కృత పాఠశాలలున్నట్లును చరిత్రలవలన దెలుచున్నది. వీరి చరిత్రలు వ్రాయ మొదలిడ నొక ప్రబంధమౌను. కావున మీరు మీ

గృహములను భూలోక స్వర్గములుగా జేయ నెంచితిరే ని సకలసౌఖ్యంబు లనుభవింప నిచ్ఛగలవారైతిరేని మీ మానసముల సంఘాభివృద్ధియు ధనాభివృద్ధియు దేశాభివృద్ధియు గోరితిరేని పూర్వకాలంబున మహోన్నత దశ ననుభవించి మహమ్మదీయ ప్రభుత్వకాలంబునఁ పొడవడగి ఆంగ్లేయ సత్పరిపాలనమందు మరల జన్మించి శాలగ్రహాది రుగ్మతాదుల పాలబడక మెల్ల మెల్లన దప్పటడుగు లిడుచున్న స్త్రీవిద్యయను కన్యను ప్రౌఢాంగనగా నొనరింపఁ గోరుచున్నాడను.

గీ॥ తగినశాస్త్రంబులోకకొన్ని ♦ తఱచితఱచి
సజ్జనులుమెచ్చస్త్రీవిద్య ♦ సారసంగ్ర
హంబనగదీని వ్రాసితి ♦ నాదరింపఁ
గోరుచున్నాడ రచనకు ♦ గ్రొత్తవాడ.

కం॥ స్త్రీవిద్యాసారసంగ్రహ
మే వేళఁ జదివి మీర ♦ లింపుగ స్త్రీలఁ
గావింపగవలయునువి
ద్యావతులౌనట్టులవని ♦ దప్పక దయతోఁ.

END OF
TITLE